క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

దేవరకద్ర: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బుధవారం దేవరకద్ర, కౌకుంట్ల మండల కేంద్రాల్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు దేవరకద్ర ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇంటి నమూనా భవన నిర్మాణానికి భూమి పూజచేస్తారని పేర్కొన్నారు. 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌకుంట్ల మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

పాడి పోషణపై అవగాహన

మిడ్జిల్: మండలంలోని వల్లభ్‌రావుపల్లిలో పాడి పశువుల పెంపకంపై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి శివరాజ్ మాట్లాడుతూ కృతిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలను పెంచడం, దాణాను ఉపయోగించు విధానం, దూడల సంరక్షణ, టీకాలను వివరించారు. గ్రామంలో 52 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ మమత, అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రణీత్, సత్యం, శివ, నర్సింహా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

స్టేషన్ మహబూబ్‌నగర్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నేడు (బుధవారం) స్థానిక ఆర్టీసీ డిపోలో టీజీఆర్టీసీ, రెడ్‌క్రాస్, ఆర్‌టీఓ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ సంతోష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిబిరంలో ఆర్టీసీ ఉద్యోగులతో పాటు ఇతరులు పాల్గొనాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అడ్డాకుల: మండలంలోని కందూర్‌కి చెందిన వట్టెం పోచన్న అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకుడు మున్నూర్ రమేష్ పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చాకలి రాకేష్, బుడ్డన్న యాదవ్, బుడ్డ రాములు, గోపి యాదవ్, నాగన్న యాదవ్ ఉన్నారు.


తాగి వాహనాలు నడిపితే జైలుకే



హన్వాడ: మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ముందు ప్రధానరహదారి గుండా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. హెడ్‌కానిస్టేబుల్ బాలప్ప, కానిస్టేబుల్ యాదయ్య, పోలీసులు ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

- శిథిలావస్థలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె



రాజాపూర్: మండలంలోని మోత్కులకుంట తండా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెతో ప్రమాదం పొంచి ఉంది. శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందోనని ఆతండావాసులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే దిమ్మెను మరమ్మతు చేయాలని పలువురు కోరుతున్నారు.

క్షయ వ్యాధి పరీక్షలు

భూత్పూర్: మండలంలోని కర్వెనలో మంగళవారం క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి డా.అబ్దుల్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు తగ్గకపోవడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలుంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. జిల్లా క్షయ నియంత్రణ వైద్య బృందం 56మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, పుష్పలీల, క్షయ నియంత్రణ సిబ్బంది బాలరాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి మైసమ్మ బైలెల్లినాదో..





బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు,అమ్మవారి శకటోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట: మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మా బైలెల్లినాదో.. తల్లి మైసమ్మ బైలెల్లినాదో అంటూ 116 బోనాలతో మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా శివసత్తుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అడవి మొత్తం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మైసమ్మ దేవత ఉత్సవాల్లో చివరి రోజున ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, ఆలయ అధికారి మధసేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం అనంతరం శకటోత్సవం నిర్వహించారు. ఉత్సవాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మైసమ్మ దేవాలయాన్ని మరింత



ప్రత్యేక అలంకరణలో మైసమ్మ దేవత

అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం, కాంగ్రెస్ నాయకులు దుశ్యంత్‌రెడ్డి, రాంచంద్రయ్య, వెంకటేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఖాజామైనుద్దీన్, కృష్ణయ్య, నరేందర్, బాలయ్య, కృష్ణగౌడ్, నర్సింహులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



శివసత్తుల విన్యాసం

అభివృద్ధి పనులకు రూ.250కోట్లు

- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి అడిగాం
- కాలనీల్లో సమస్యలను పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



10వ వార్డులోని మారుతీశ్రీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: త్వరలోనే పాలమూరు కార్పొరేషన్‌గా మారనున్నందున అభివృద్ధి పనులకు కనీసం రూ.250 కోట్లు కావాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు స్థానిక 20, 19, 21, 22, 45వ వార్డుల పరిధిలో రూ.4.10కోట్ల విలువజేసే సీసీరోడ్లు, డ్రెయినేజీలు, కమ్యూనిటీ హాల్, యూజీడీ, హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవంతో పాటు పలుచోట్ల శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను తప్పక పరిష్కరిస్తామన్నారు. మహబూబ్‌నగర్‌ను అన్నింటా మొదటి స్థానంలో ఉంచడమే తమ ధ్యేయమన్నారు. ఏడాది కాలంలో రూ.120కోట్లతో ఎన్నో పనులు చేపట్టామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, కౌన్సిలర్లు ఎం.రాణి, వల్ల రష్మిత, మంగి మాధవీలత, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కాంగ్రెస్ నాయకులు సాయిబాబ, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, రియాజ్, చిన్నా, విజయలక్ష్మి, మక్సూద్, కృష్ణకాంత్‌రెడ్డి, షకీల్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్, డీఈఈ నర్సింహ, ఏఈ వైష్ణవి పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలంటూ నిరసన



అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఓబీసీ మోర్చా నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ ఘాన్సీరాంనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు సుబ్రమణ్యం, శంకర్, రాజేష్ కల్మేకర్, సత్యం, నాగరాజు, బాలగోపి, యాదయ్య, వెంకటయ్య, లక్ష్మణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దాడి చేసినవారిని అరెస్ట్‌చేయాలి



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మిడ్జిల్: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జడ్చర్ల–కల్వకుర్తి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు నరేష్, శేఖర్‌రెడ్డి, జంగిలయ్య, శేఖర్, విస్తు, నారాయణ, వినోద్ పాల్గొన్నారు.

'లక్ష డప్పులు–వెయ్యి గొంతుకలు'తో సత్తా చాటుతాం

- ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్య
- బాబు జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళి



మహబూబ్‌నగర్ రూరల్: లక్ష డప్పులు–వెయ్యి గొంతుకలు కార్యక్రమంతో సత్తా చాటుతామని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్య అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల రథయాత్ర కొనసాగింది. అంబేడ్కర్ కళాభవన్ నుంచి డప్పు కళాకారులు ప్రదర్శనగా తెలంగాణ చౌరస్తాకు చేరుకుని అక్కడి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రదర్శనగా క్లాక్‌టవర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం కుట్రలో భాగమేనని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నా కుట్రలతో కొందరు అడ్డుకుంటున్నారని అన్నారు. ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వెయ్యి గొంతుకలు కార్యక్రమంతో కుట్రలన్నీ ఛేదిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, రామచందర్, కొండయ్య, బొక్కి రాములు, చెన్నకేశవ, కళ్యాణ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

డప్పు కళాకారుల మండల కమిటీ ఎన్నిక

మిడ్జిల్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల డప్పు కళాకారుల కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కొమ్ము వంశీ తెలిపారు. ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, ధనరాజ్, మనోజ్, ప్రధానకార్యదర్శిగా క్రాంతికుమార్, సహాయకార్యదర్శులుగా యాదయ్య, రాజు, రామ్, పరుశరాములు, కోశాధికారిగా ఆంజనేయులును ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, వెంకయట్య, గణేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

నిర్లక్ష్యపు నీడలో పశువైద్య కేంద్రం

- శిథిలావస్థకు చేరిన భవనం పైకప్పు



అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేటలో ఉన్న గ్రామీణ పశువైద్య కేంద్రం నిర్లక్ష్యం నీడలో కొట్టుమిట్టాడుతోంది. భవనంపైకప్పు శిథిలావస్థకు చేరురుంది. వర్షం వస్తే నీళ్లు కిందకు కారుతున్నాయి. దీంతో గోడలు సైతం దెబ్బతింటున్నాయి. వర్షాకాలంలో ఈ భవనంలో విధులు నిర్వహించేందుకు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పైకప్పు నుంచి నీళ్లు కారడంతో మందులు కూడా తడిసేపోయే పరిస్థితి నెలకొంది. అలాగే భవనం గదికి ఉన్న తలుపు కూడా కొంత మేర విరిగిపోయి ఉంది. ప్రహరీ కూడా అసంపూర్తిగా నిర్మించారు. ఇదిలా ఉండగా ఒక్క గదిలోనే మందులు, సిబ్బంది ఉండాల్సి రావడంతో కొంత ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పశువైద్య కేంద్రంపై దృష్టి సారించి శిథిలమైన భవనాన్ని తొలగించి దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వ లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు



పోలీసు గౌరవ వందనం మధ్య కానిస్టేబుల్ వెంకటేశ్ అంత్యక్రియలు

చిన్నచింతకుంట: గుండెపోటుతో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అంత్యక్రియలను మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. పోలీసు గౌరవ వందనం చేసి మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. చిన్నచింతకుంటకి చెందిన కానిస్టేబుల్ వెంకటేశ్ మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తూ సోమవారం మృతిచెందాడు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌తో పాటు స్థానిక ఎస్ఐ శేఖర్, పోలీస్ అధికారులు వెంకటేశ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని, ఒకరికి ఉద్యోగం కల్పించనున్నట్లు భరోసా ఇచ్చారు. గ్రామపెద్దలు, రాజకీయ నాయకులు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎంఎస్పీ చట్టాన్ని తేవాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అఖిల భారత రైతు ఐక్యవేదిక నాయకులు

దేవరకద్ర: రైతుల ధాన్యానికి మద్దతుధర ఇచ్చి కొనుగోలు చేయడానికి శాశ్వత పరిష్కార దిశగా ఎంఎస్పీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు ఐక్యవేదిక జిల్లా కమిటీ చేసింది. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర సభ్యుడు సీహెచ్ రాంచందర్ మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కొండారెడ్డి, జిల్లా నాయకులు బాలస్వామి, రాము, వెంకన్న, టీయుసీఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, బాలు పాల్గొన్నారు.

అయ్యప్ప గురుస్వాములకు ఘన సన్మానం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం న్యూటౌన్‌లోని సుభాష్ కాంప్లెక్స్‌లో పుట్టి రమేష్‌చందర్, జగదీష్ చందర్ ఆధ్వర్యంలో మంగళవారం 14మంది అయ్యప్ప గురుస్వాములను ఘనంగా సన్మానించారు. ముత్యం గురుస్వామి, విజయ్‌కుమార్ గురుస్వామి, సురేష్‌చందర్ గురుస్వామి, మోనేష్‌స్వామి, శశిధర్‌రెడ్డి, యాదయ్య స్వామి, మద్దిలేటి స్వామిలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. రూరల్ సీఐ గాంధీనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గురుస్వాములను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. గురుస్వామి పుట్టి సురేష్‌చందర్ మాట్లాడుతూ గత 22 ఏళ్ల నుంచి గురుస్వాములు, నారికేళ, మణికంఠ స్వాములను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇకముందు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య గురుస్వామి, న్యాయవాది బాలస్వామి, భానుచందర్, బాలుచం



గురుస్వాములకు సన్మానం

మద్యం తాగి వాహనాలు నడపరాదు

- టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్



మహబూబ్‌నగర్‌లో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్

మహబూబ్‌నగర్ క్రైం: డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపరాదని టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ అన్నారు. రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో మ్యాక్సీక్యాబ్, అద్దెవాహనాలు నడిపే డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు ఇతరులు సైతం సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగంతోనే వాహనాలు కంట్రోల్ చేయలేక ప్రమాదాలు జరుగుతుంటాయని తెలిపారు. డ్రైవర్‌కు నిద్ర వస్తున్న సమయంలో తప్పకుండా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. , డ్రైవర్లు కంటి చూపునకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే వైద్యుడి దగ్గర చికిత్స చేయించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలన్నారు. మానసికంగా ఇబ్బంది ఉన్న వారు డ్రైవింగ్ చేయడం సరికాదని సూచించారు.



మిడ్జిల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు

వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

మిడ్జిల్: రోడ్లపై వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర పోలీసులు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

మహబూబ్‌నగర్ రూరల్: స్థానిక అయ్యప్పకొండ శ్రీశివమార్కండేయ స్వామి దేవాలయం వద్ద పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం విజయవంతమైనట్లు ఆ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. మంగళవారం దివంగత రిటైర్డ్ తహసీల్దార్ ఎంపీ ప్రభాకర్‌రావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రభాకర్‌రావు తహసీల్దార్‌గా మహబూబ్‌నగర్ అర్బన్ మండల ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించడంతో పాటు పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం తనవంతు కృషిచేశారని కొనియాడారు. నాయకులు నీలి కిషోర్, సత్యనారాయణ, బాలరాజు, దాసు, వెంకటేష్, నర్సిము లు, మచ్చ వాణి, సుకుమార్ రాజేష్, వాసి రాజు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న పద్మశాలి యువజన సంఘం సభ్యులు

ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి దరఖాస్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా క్రైస్తవ మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు అందించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళలు ఈనెల 20వ తేదీ సాయంత్రం 5గంటల వరకు tgobmmr.cff.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. క్రైస్తవ మైనార్టీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు, నిరుపేదలు, విడాకులు పొందిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. వితంతువు, అనాథలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు, ఆహారభద్రత కార్డు రెండు లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షలు, పట్టణవాసులకు రూ.2లక్షలు మించకుండా ఆదాయ ధ్రువీకరణపత్రం ఉండాలని సూచించారు. అభ్యర్థి తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందాలన్నారు. గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలు లేదా టీజీఎంఎఫ్‌సీ శిక్షణ భాగసామ్య సంస్థల ద్వారా శిక్షణ ఉండాలన్నారు. గడిచిన ఐదేళ్లలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందలేదని అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు సంబంధించిన హార్డ్‌కాపీని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 9440970730 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

హోరాహోరీగా వాలీబాల్ టోర్నీ

నవాబుపేట: మండలంలోని కొల్లూర్‌లో కొనసాగుతున్న ఓపెన్‌టూ ఆల్ వాలీబాల్ టోర్నీ హోరాహోరీగా కొనసాగుతుంది. మంగళవారం రెండో రోజు రూరల్ విభాగంలో షాద్‌నగర్ జట్టు విజేతగా, ద్వితీయస్థానంలో చిన్నరేవల్లి జట్టు నిలిచింది. ఓపెన్ విభాగంలో బెంగళూర్–ఖమ్మం, చెన్నై–వైజాగ్ జట్ల మధ్య మ్యాచ్ కొనసాగుతుంది. టోర్నీలో క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించినట్లు నిర్వాహకులు చందర్‌నాయక్, ఖాజా, రాజు, రఘు, నిరంజన్, రమేష్ తెలిపారు.



రూరల్ విభాగం విజేత షాద్‌నగర్ జట్టుతో నిర్వాహకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అడ్డాకుల: మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన రవీంద్రాచారికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.12వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుడికి అందజేశారు. అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్‌ను అందరూ వినియోగించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, కొండా జగదీశ్వర్, హేమవర్ధన్‌రెడ్డి, దోనూరు లింగారెడ్డి, బండారు కృష్ణయ్య, సత్యనారాయణరెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602029

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797